జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 10 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4

## గురుకుల కళాశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి



2 లో...



# ఘనంగా బీర్పూర్...
# శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం...

2 లో..

### శ్రీలక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

హాజరైన ఎమ్మెల్సీ కవిత, ఎల్.రమణ. మాజి జెడ్పి చైర్పర్సన్ దావ వసంత

అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





## ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రుల నీరాజనం

మద్దతు ప్రకటించిన ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్.

హుజూరాబాద్, జమ్మికుంట, సిద్దిపేటలో ఆత్మీయ సమ్మేళనాలు.

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజాజ్యోతి)*

కరీంనగర్ ,నిజమాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు నీరాజనం పట్టారు. ఆదివారం ఆయన హుజూరాబాద్, జమ్మికుంట, సిద్దిపేటలో నిర్వమించిన ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు.ఈ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో ఎక్కడ లేని ఎలక్షన్లు చూసిన, బై ఎలక్షన్లను బైపాస్ సర్జరీ చేసిన పట్టభద్రులు ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా ఒక ఓటుకు పదివేల చొప్పున మిమ్మల్ని ప్రలోభలకు గురిచేసినప్పటికి అప్పుడున్న ప్రభుత్వానికి బుద్ది చెప్పిన నేపధ్యం

మిగతా 2 లో...

### జగిత్యాలలో ద్విచక్ర వాహనాల
## దొంగల ముఠా అరెస్టు



*జగిత్యాల క్రైమ్, ఫిబ్రవరి 9, (ప్రజాజ్యోతి).*

5 ద్విచక్ర వాహనాలు, 5 సెల్ ఫోన్లు, కారు స్వాదీనం.జక్కుల గోపాల్, సింగం రాజు, నేరెళ్ల నరేష్, సంపత్ కుమార్ స్వామి, బుర్ర రాజేందర్.బైక్ దొంగలు ఒక ముఠాగా ఏర్పడి రాత్రి వేళలో కలమడుగు నుంచి కారులో బయలుదేరి వివిధ గ్రామాల్లో ఇండ్ల ముందు పార్కు చేసిన బైకులు చోరీ చేస్తున్నారు.వీరంతా కలమడుగు, జన్నారం మండలం మంచిర్యాల జిల్లాకు చెందినవారు.వీరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు తెలిపిన డిఎస్పీ రఘు చందర్..



## పట్టభద్రులకు, ప్రభుత్వానికి వారధిగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రణవ్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో 42 నియోజకవర్గాల కంటే హుజూరాబాద్ నుంచి మెజారిటీ ఇస్తాం

విద్యారంగ సమస్యలపై దృష్టి సారిస్తం..

మెజారిటీతో నరేందర్ రెడ్డి మండలికి వెళ్ళడం ఖాయం

విద్యావేత్తగా సామాన్య ప్రజలకు సేవ..

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 09, (ప్రజాజ్యోతి)*

పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందేర్ రెడ్డి భారీ మెజారిటీతో మండలికి వెళ్లడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని,ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు.హుజరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ,

మిగతా 2 లో...

## గురుకుల కళాశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి



*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 09 ప్రజాజ్యోతి:*

జగిత్యాల పట్టణములోని జ్యోతిబా పూలే గురుకుల కళాశాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి తనిఖీ చేశారు. హాస్టల్, తరగతి గదులు, నివాస గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కొత్త కామ న్ డైట్ ప్రకారం భోజన వసతి కల్పించడం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సంబంధిత గురుకుల పాఠశాల ఇన్చార్జి అధికారికి హాస్టల్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. సంబంధిత జిల్లా అధికారికి హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

## ఘనంగా బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం...

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి:*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. కళ్యాణ మండపం నందు వేద పండితుల మంత్రోచ్చారణలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి, లక్ష్మీ సమేత కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అధికారి స్వామివార్లకు డీఎస్పీ రఘు చందన్ పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారి కళ్యాణోత్సవానికి అలంకరణ కోసం శ్రీకృష్ణ ఫౌండేషన్ తరపున ఓగుల అజయ్ ఒక లక్ష 35 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం జరిగిన కళ్యాణోత్సవ వేడుకలలో కళ్యాణోత్సవం జరు



గుతుండంత సేపు భక్త జనం మమేకమై తిలకించి పులకించిపోయారు. వేద పండితులు ప్రధాన అర్చకులు సంతోషాచార్యులు, చిన్న సంతోష్ ఆచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, సంజయ్ కుమారా ఆచార్యులు స్వామి వార్ల పెళ్లి వేడుకలను శాస్త్రోక్తంగా , జీలకర్ర బెల్లం, తాళి తంతు,ముత్యాల తలంబ్రాలు, కార్యక్రమాలను సంప్రదాయ పద్ధతిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ తుంగూరు నివాస బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి గోవిందా గోవిందా అంటూ లక్ష్మీ నరసింహ స్వామి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులు మొక్కలను పెట్టుకొని కళ్యాణం తనివితీరా చూసి ఆనందించి దైవ దర్శనం చేసుకుని పిల్లాపాపల బొద్దు బోధలు చల్లగా ఉండాలని కోరుకున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎల్ రమణ లో సాయంత్రం సమయంలో స్వామివారిని దర్శించుకుని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణోత్సవం కు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం బీర్పూర్ ఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధికారులు ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండలం మాజీ ప్రజాప్రతినిధులు సింగిల్ విండో చైర్మన్ ముప్పాల రామ చంద్రరావు, మాజీ జెడ్పిటిసి రమణ , మాజీ ఎంపీపీ రమేష్, ఆలయ మాజీ చైర్మన్ సుమన్, సామ్రాట్, మాజీ సర్పంచులు బనక శంకర్, రాజేశం,బీర్పూర్ మాజీ సర్పంచ్ శిల్పా రమేష్ , బిజెపి మండల అధ్యక్షులు ఆడెపు నరసయ్య, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బండారి రవి, మరియు ప్రముఖులు నాయకులు వివిధ గ్రామాల ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రుల నీరాజనం

(మొదటి పేజీ తరువాయి...)

జమ్మికుంట, హుజూరాబాద్ ప్రాంతా వాసులకు ఉంది. ఇప్పుడు కూడ మీ తీర్పు అదే రూపంలో, అదే కోణంలో పునరావృతం కావాలన్నారు. పట్టభద్రులకు అనేక సమస్యలున్నాయి. విద్యావ్యాపారం చేసే వారికి పట్టభద్రుల సమస్యలపై ఎలాంటి అవగాహన లేదు. తమ విద్యావ్యాపారాన్ని పెంచుకోవడానికి, పేద, మధ్యతరగతి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసి సంపాధించిన ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రుల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తన విద్యాసంస్థలో పని చేస్తున్న వారికి తక్కువ జీతాలు ఇస్తు వారి పొట్టలు



కొడుతూ వెట్టిచాకిరి చేయించుకున్న వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రులు, నిరుద్యోగుల గురించి, వారి సమస్యల గురించి మాట్లాడడాన్ని ఆయన ఎద్దేవా చేసారు. విద్యారంగ ప్రొఫెసర్ గా పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉండి వారి సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా మారి ఈ ఎన్నికల బరిలో నిలిచిన తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. మీరు ఉన్నరనే భరోసాతో తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ



జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాన ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచాన్నారు, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా విద్యా వ్యాపారంలో కోట్లాది రూపాయలు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు నిరుద్యోగులు, పట్టభద్రుల గురించి మాట్లాడుతున్నరని వారి కపట మాటాలు నమ్మిమోసపోవద్దాన్నారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తాను రాజకీయాల్లో నూతన ఉరవడి సృష్టించేందుకు, ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు ప్రసన్న హరికృష్ణ వెల్లడించారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యలను పరిష్కారానికి నిత్యం పోరాటం చేయడానికే ముందుకు వచ్చిన తనను మీలో ఒక్కడిగా ఆదరిస్తునందుకు సర్వదా రుణపడి ఉంటాన్నారు. మీ సమస్యల పరిష్కరానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని, మీ సమస్యలను పరిష్కరింపచేస్తు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిత్యపోరాటం చేసే తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి ఆదరించాలని కోరారు. ఈ సమ్మేళానాల్లో హుజూరాబాద్ , జమ్మికుంట మరియు సిద్దిపేట స్థానిక పట్టభద్రులు , హరికృష్ణ టీమ్ సభ్యులు, నిరుద్యోగులు, భారీ సంఖ్యలో పాల్గోని ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించారు.

# పట్టభద్రులకు, ప్రభుత్వానికి వారధిగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రణవ్

(మొదటి పేజీ తరువాయి...)

యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ అనుభంద సంఘాలు పనిచేసి హుజరాబాద్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. 42 నియోజకవర్గాలకంటే హుజురాబాద్ నుండే అధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగం పై తగిన నిధులు కేటాయించాలని కోరారు. విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామకపత్రాలను అందజేశామని తెలిపారు.54 ఏళ్ల వయసులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవ



చ్చని తెలిపారు.. ★కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఒక ఏడాది కాలంలోనే 55వేల ఉద్యోగాలు ఇచ్చి యువతకు భరోసా కల్పించారని పేర్కొన్నారు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో పారదర్శకంగా బదిలీలు, పదోన్నతులు జరుగుతున్నాయని గుర్తు చేశారు.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు.. ప్రైవేటు జూనియర్ డిగ్రీ కళా



శాలలు ఎదుర్కొంటున్న ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరో రెండు నెలల్లో పరిష్కరిస్తానని వెల్లడించారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను పునరుద్ధరించి ఈ లైబ్రరీగా తీర్చిదిద్దుతానని ఈ లైబ్రరీలుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.హుజురాబాద్ లైబ్రరీనీ 70 వేల రూపాయల సొంత నిధులతో శాశ్వత షెడ్డు నిర్మాణం చేపట్టినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి,ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కోలిపాక శంకర్,హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్,హుజురాబాద్ పట్టణ,మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,సొల్లు బాబు,లావణ్య,లక్ష్మారెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ-విక్రమ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ఉస్మాన్ పాష,వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్యకై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు



జగిత్యా టౌన్, ఫిబ్రవరి 9, (ప్రజాజ్యోతి)

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసిన జగిత్యాల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అతి త్వరలో తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అంబర్పేట వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వానిక పత్రికను అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు



జగిత్యాల అర్బన్,ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి).

జగిత్యాల మండలం అంబారిపేట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి 25 వ కళ్యాణ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన అంబారి పేట్ వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ నాయకులు, తదితరులు.

## బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం పూజలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల, ఫిబ్రవరి 9,(ప్రజాజ్యోతి).

బీర్పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పూజలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట. మాజీ ఎంపీపీ కొల్వాయి సింగిల్ విండో చేర్మెన్ మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సారంగపూర్ బీర్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సారంగపూర్ జగిత్యాల రూరల్ మరియు బీర్పూర్ మండల యూత్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు ఉన్నారు.

## జగిత్యాలలో ఘనంగా 54వ పిఆర్ టియు - టీఎస్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 9, ( ప్రజాజ్యోతి).

పంచాయతీరాజ్ ఉపాధ్యాయల సంక్షేమం కొరకు సామల యాదగిరి స్థాపించిన పి ఆర్ టి యు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి లు మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు జీరో వన్ జీరో జీతాలు బదిలీలు పదోన్నతుల లో కౌన్సిలింగ్ విధానం హై స్కూల్ లలో ఫిజికల్ సైన్స్ ఇంగ్లీష్ పోస్టుల మంజూరి మహిళ ఉపాధ్యాయులకు మెటర్నటీ చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయించిన ఘనత పి ఆర్ టి యు దే అని వారన్నారు ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని వారు అన్నారు ఈ సందర్భంగా చాలా సంవత్సరాలు పి ఆర్ టి యు కు సేవ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు కోగిల సత్యనారాయణ పైడిపల్లి సత్యనారాయణ రావు దండే గంగాధర్ మోర గోవర్ధన్ ల ను సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏవిఎన్ రాజు సురేఖ జమున కోగిల కృష్ణ సత్యరాజ్ రవికుమార్ మహేష్ సంధి శ్రీనివాస రెడ్డి కుంభాల శ్రీనివాస్ రెడ్డి రాజేందర్ రెడ్డి రాజేష్ రత్నాకర్ రావు దుబ్బయ్య రాజ గోపాల్ వాజిద్ వసంత అనూజ చందన ప్రశాంతి శ్రీదేవి విద్యా దేవి పద్మ తరంగిణి తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సావాల నడుమ జగిత్యాల గీత విద్యాలయం 1995—1996 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

—సంబరాలలో పూర్వ విద్యార్థులు

—చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెనుకుంటు ఆనందంలో పూర్వ విద్యార్థులు



జగిత్యాల, ఫిబ్రవరి9, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని గీత విద్యాలయం లో 1995 బ్యాచ్ ఎస్ ఎస్ సి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని వశిష్ఠ ఇన్ హోటల్ లో జరుపుకున్నారు వీరందరూ ఒకే వేదికపై 30 సంవస్త్రాల తరువాత కలుసుకొని చిన్నప్పటి నుండి పదవ తరగతి వరకు చదివిన విద్యార్థులు ఒక చోట కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు తరువాత చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు తరువాత చదివిన బడి పరిసరాలను చూసి భావొద్యానికి గురిఅయ్యారు నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో మేము ఈ రోజు వివిధ స్థాయిలో ఉన్నాము అని తెలిపారు ఈ సందర్భంగా వీరికి విద్య బుద్ధులు నేర్పిన గురువులను జ్ఞాపికలతో శాలువ లతో ఘనంగా సన్మానించారు ఈ క్రమక్రమంలో వివిధ రాష్ట్రాలలో వివిధ దేశాలలో ఉన్నట్టు వంటి వారితో వీడియో కాల్స్ లో మాట్లాడి సంబరపడ్డారు ఈ కార్యక్రమంలో 80 మంది విద్యార్థిని విద్యార్థులు పాలుగోని విజయవంతం చేశారు ఇంతటి కార్యక్రమాన్ని ఒకచోటకు తెచ్చిన దోస్తులు షైర్ విజయ్,నాగమల్ల శ్రీధర్ , యాంసాని మహేష్, గర్వాందుల మదుకర్, కొలగాని స్వప్న లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు చివరగా అందరూ కలసి స్నేహమేర జీవితం... స్నేహమేర శాశ్వతం.. మరుపురాని రాణి స్నేహం.. మధురమైన జ్ఞాపకాలు అంటూ కార్యక్రమాన్ని ముగించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల్ అర్బన్, ఫిబ్రవరి 9, (ప్రజాజ్యోతి)

సారంగాపూర్ మండల బట్టపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శోభన్,ప్రధాన కార్యదర్శి ప్రేమానందం, మండల,గ్రామ నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి,మనోహర్ రెడ్డి,సొల్లు సురేందర్,డిల్లీ రామారావు,సుధాకర్ రావు,శేఖర్ గౌడ్,నరసింహరెడ్డి,నారాయణరావు,స్వామి,సాయిలు,జలపతి,ధర్మయ్యా,ప్రసాద్ శాంసన్,శేఖర్, మల్లయ్య,దళిత సంఘం నాయకులు నారాయణ, అడ్వకేట్ లక్ష్మీనారాయణ,శ్యామ్,దళిత సంఘ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తాటిపెల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం



జగిత్యాల అర్భన్, ఫిబ్రవరి9, ప్రజాజ్యోతి:

జగిత్యాల మండలం లోని తాటిపెల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 41వ వార్షిక బ్రహ్మోస్తవాల సందర్భంగా శ్రీవారి కళ్యాణాన్ని ఆలయ అర్చకులు ఏటూరి ఆంజనేయ చార్యుల పరియవేక్షణలో పండితులు రఘు, కొండపల్కల కోదండ రాము, గరిమిల్ల విష్ణు వారి ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి ల కళ్యాణాన్ని భక్తులు, గ్రామస్తుల, భూ దాత బోనగిరి శివ నాగయ్య వంశీకుల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాడెం రత్నమాల శంకర్, మాజీ ఎంపిటిసి పూదరి శ్రీనివాస్, బొలిశెట్టి గంగారెడ్డి ,నీరేటి గంగారెడ్డి, తిప్పని శ్రీనివాస్,ఎంబారి నారాయణ, కొల గంగారెడ్డి, బకిశెట్టి ఆంజనేయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ కల్యాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విచ్చేసిన భక్తులకు ఆలయ ఉత్సవ కమిటి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బావిలో పడి వికలాంగుడు మృతి

కొడిమ్యాల,ఫిబ్రవరి 09,(ప్రజాజ్యోతి):



బావిలో పడి వికలాంగుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం డబ్బు తిమ్మయపల్లి గ్రామానికి చెందిన వెంగల సంపత్( 40)అనే వ్యక్తి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వద్ద కుటుంబంతో సహా పొలం పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని ఈ క్రమంలో ఆదివారం పశువులను మేపుతూ ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడని,మృతునికి ఒక చెయ్యి లేక పోవడంతో నీటిలో మునిగి చనిపోయాడని వారు తెలిపారు.బావిలో నీరు అధికంగా ఉండడంతో రెస్క్యూ టీం సహకారంతో శవాన్ని వెలికి తీసినట్టు ఎస్సై సందీప్ తెలిపారు.మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు స్థానికులు తెలిపారు.మృతిని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.